సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 18 డిసెంబర్ 2023 : పేజీలు 8

# కాలనీవాసులకు వైన్స్‌తో పరేషాన్

- వైన్స్ పక్కనే ఉన్న కాలనీయే తాగుబోతుల అడ్డా
- వైన్స్ యజమాని మహిళలు కాలనీవాసులపై దౌర్జన్యం
- వైన్స్ యజమానికి అబ్కారి మరియు స్థానిక పోలీసుల పూర్తి సహాయ సహకారాలు
- మహిళలు ఆడపిల్లలు ఇంటి నుండి కాలు బయటికి పెట్టలేని పరిస్థితి
- ప్రజా దర్బార్లో సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయనున్న కాలనీవాసులు





సిటీ క్రైమ్ మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తాగుబోతులను మార్చి వారి కుటుంబాలను రోడ్డున పడకుండా కాపాడేందుకు బెల్ట్ షాపులను తొలగించేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నా కొంతమంది అధికారుల తీరు మారడం లేదు ఈసీఐఎల్ చక్రిపురం వద్ద ఉన్న శివ లలితా సాయి వైన్స్ కు కాలనీ ప్రవేశ మార్గంలోనే అనుమతి ఇవ్వడంతో కాలనీవాసుల ఇబ్బందులు అన్ని ఇన్ని కావు ఉదయం వైన్స్ తెరిచినప్పటినుంచి కాలనీ ఎంట్రెన్స్ మందుబాబుల పార్కింగ్‌గా మారిపోయింది కాలనీవాసుల కార్ లోపలికి వెళ్లాలంటే కార్ దిగి ద్విచక్ర వాహనాలను జరువుకుంటూ కాలనీ లోకి ప్రవేశించాలి. అత్యవసర సమయంలోనూ అంబులెన్సు కు తప్పని తిప్పలు ఇక చీకటి పడిందంటే చాలు మందు బాబుల వాహనాలతో కాలనీ ఎంట్రెన్స్ నిండిపోతుంది. మిగతా 2లో

## ఇంటరాక్షన్ సెషన్‌లో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనగర నూతన పోలీస్ కమీషనర్‌గా కొత్తకోట శ్రీనివాసరెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మొట్ట మొదటిసారిగా నగర పోలీస్ కమీషనరేట్‌కు చెందిన జోనల్ డి.సి.పి.లు,ఏ.సి.పి.లు, ఇన్‌స్పెక్టర్లతో ప్రత్యేకంగా ఆదివారం బంజారహిల్స్ రోడ్ నెం.12లోగల ఐ.సి.సి.సి. బిల్డింగ్ లోని ఆడిటోరియం హాల్‌లో ఇంటరాక్షన్ సెక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ సెక్షన్‌లో నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి ప్రత్యేకంగా హైదరాబాద్ సిటీకి సంబంధించి బేసిక్ పోలిసింగ్, ఇన్వేస్టిగేషన్, ట్రాఫిక్, ఎన్‌ఫోర్స్‌మెంట్,ఏరాడికేషన్ ఆఫ్ డ్రగ్స్ వాటిపై చర్చించారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ అదనపు సి.పి. పి. విశ్వ ప్రసాద్,జాయింట్ సి.పి.క్రైమ్స్ అండ్ సిట్ గజారావు భూపాల్, జాయింట్ సి.పి. అడ్మిన్ జె. పరిమళ హనా నూతన్,కార్ హెడ్‌క్వార్టర్స్ జాయింట్ సి.పి. ఎం. శ్రీనివాసులు,జోనల్ డి.సి.పి.లు,ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామంలో ఆల్ ఇండియా క్రాఫ్టు మేళా-2023 సందడిగా సాగుతోంది. ఈ నెల 15న ప్రారంభమైన ఈ మేళాలోని దుస్తులు, నగలు, ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి నగర ప్రజలు భారీగా తరలివస్తున్నారు. దీంతో స్టాళ్లు కళకళలాడుతున్నాయి.. కాశ్మీర్ , కర్ణాటక, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ , ఢిల్లీ, ఉత్తర్రపదేశ్,వెస్ట్ బెంగాల్, రాష్ట్రాలకి చెందిన హ్యాండ్లూమ్స్, జ్యూట్, టెర్రకోట, హ్యాండీ క్రాఫ్టు ఉత్పత్తులు ఎన్నో అందుబాటులో ఉన్నవి. హైదరాబాద్ అస్సాం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సాంస్కృాఎతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. మిగతా 2లో

## అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజక పరిధిలోని పలు డివిజన్ పరిధులలో అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. నియంత్రిం చాల్సిన టౌన్ ప్లానింగ్ అధికా రులు అందిన కాడికి దండు కుంటూ నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు. అక్రమ నిర్మాణంపై ఒక పక్క పేపర్ లలో వార్త కథనాలు వస్తుంటే మరోపక్క అధికారుల అండ తోనే, నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు కళ్ళ ముందే ప్రభుత్వ పరిమితులను మించి బహుళ అంతస్తులు వెలుస్తున్నాయి.

మిగతా 2లో



## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**మొదటిపేజీ తరువాయి...** బిహు నృత్యం, అస్సామీ సంగీతం, డాక్టర్ భూపేన్ హజారికా వారి పాటలు ఆలపించారు. అదేవిదంగా వైదేహి సుభాష్ శిష్య బృందం ప్రదర్శించిన భరతనాట్యం ప్రదర్శన ఎంతగానో అలరించాయి. జతిస్వరం, శబ్దం, దేవీస్తుతి, కౌతం, అష్టపది మొదలైన అంశాలను ప్రదర్శించారు. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారి ఆధ్వర్యం లో విచ్చేసిన గారడీ గొంబె మధ్య ప్రదేశ్ జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## కాలనీవాసులకు వైన్స్‌తో పరేషాన్




**మొదటిపేజీ తరువాయి...** అంతటితో ఆగకుండా తాగుబోతులు వైన్స్ చిన్నదిగా ఉండటంతో వైన్స్ లో కూర్చోవడానికి స్థలం సరిపోకపోవడం మరియు దుర్గంధం తోడవడంతో కాలనీ వాసుల ఇల్లు దుకాణాల ముందు మద్యం సేవిస్తూ తాగుబోతులు వీరంగం సృష్టిస్తుంటారు ఒకవేళ మందు ఎక్కువైతే తాగి ఇళ్ల ముందే పడుకుంటున్నారు. మరి కొంతమంది గొడవలు పడుతూ గట్టి గట్టిగా అరవడంతో కాలనీలోని మహిళలు బయ భ్రాంతులకు గురవుతున్నారు. ఉద్యోగాలు చేసుకునే మహిళలు తమ ఉద్యోగాలు మానేశారు. అదే కాలనీలో వైన్స్ నుండి సుమారు 150 మీటర్ల లోపలికి ఉన్న బ్యూటీ పార్లర్ ఖాళీ చేసే పరిస్థితి ఏర్పడిందంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో వైన్స్ నిర్వాహకుడు కాలనీలోని మహిళ పై దౌర్జన్యం చేయడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయ్యింది కానీ వైన్స్ నిర్వాహకుడికి రాజ మర్యాదలు చేశారని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల అండదండలతో వైన్స్ నిర్వాహకుడి దౌర్జన్యం మరింతగా పెరిగిందని కాలనీ వాసులు వాపోతున్నారు వైన్స్ తమ కాలనీ ఎంట్రెన్స్ నుండి తరలించాలంటూ ఆబ్కారి డిపార్ట్మెంట్ కు పలు మార్లు కాలనీవాసులు తెలిపినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేదు ఇకనైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి వైన్స్ ను తమ కాలనీ నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

## అక్రమ నిర్మాణాలకు అండగా టౌన్ ప్లానింగ్ అధికారులు





**మొదటిపేజీ తరువాయి...** లోపాయికారులుగా అధికారులు ప్రజా ప్రతినిధులతో కుమ్మక్కై నాకింత, నీకింత అనే ధోరణిలో వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. కొంతమంది ఒకటి, రెండు అంతస్తులకు అనుమతులు తీసుకొని అనధికారంగా అదనపు అంతస్తులు నిర్మిస్తున్నారని సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ కి ఫిర్యాదు చేస్తే అధికారిని మాత్రం ఇవన్నీ నాదాకా ఏంటని ఫిర్యాదు దారులను ఎదురుగా ప్రశ్నిస్తున్నారు. మాకు ప్రజాప్రతినిధులు అడ్డు వస్తున్నారని, ఒక టౌన్ ప్లానింగ్ అధికారి చెప్పడం హాస్యాస్పదంగా ఉన్నది. టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రజల పిర్యాదులపై చర్యలు తీసుకోకుండా ప్రజా ప్రతినిధులకు కొమ్ము కాస్తున్నారు. చిలకలగూడా మెయిన్ రోడ్డు ను ఆనుకొని పిరిమితులను మించి నిర్మాణం, వారాసిగూడాలో పరిమితులను మించి నిర్మాణం, ఎల్. నారాయణ నగర్‌లో పరిమితులని మించి నిర్మాణంపై స్థానికులు ఫిర్యాదులు చేస్తే అధికారులు ఎటువంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదు. పై నుండి వీటికి ప్రజా ప్రతినిధుల అండలు ఉన్నవని ఒక ఉన్నతాధికారి చెప్పడం హాస్యాస్పదం. ఇప్పటికైనా జీహెచ్ఎంసి కమీషనర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు, స్థానికులు, బస్తీవాసులు కోరుతున్నారు. వీటిపై త్వరలోనే ప్రజా దర్భార్‌లో ఫిర్యాదు చేయనున్నామని తెలిపారు.

### రెండు నెలల్లో హైదరాబాద్‌లో డ్రగ్స్ ఫ్రీ నగరంగా మార్చేందుకు నడుంబిగించాలి : సి.పి. కొత్తకోట శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో డ్రగ్స్ అమ్మకాల మహామ్మారిపై ఉక్కుపాదం మోపుతున్నట్లు, నగరంను డ్రగ్స్ ఫ్రీ నగరంగా మార్చేందుకు నగరంలోని పోలీసు అధికారులు,పోలీసు సిబ్బంది తమవంతు నడుంబిగించాలని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నగరంలోగల పబ్‌లలో నిరంతరం స్థానిక పోలీసులు గట్టి నిఘాను ఉంచాలని,పబ్బులు సరియైన సమయంలో మూసి ఉంచేలా కఠినంగా వ్యవహారించాలని, నిర్ణీత సమయం దాటి పబ్‌లను నడిపితే,పబ్ యాజమాన్యాలమీద కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. డ్రగ్స్‌ను సేవించేవారు అధికంగా పబ్‌లను ఆశ్రయిస్తున్నట్లు,అక్కడే డ్రగ్స్ అమ్మకాలు అధికంగా జరుగుతున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నట్లు ఆయన చెప్పారు. మరో రెండు నెలల్లో హైదరాబాద్ నగరంలో డ్రగ్స్ అమ్మకాలు జరుగకుండ అంతం పలికేవిధంగా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, సిటీలో డ్రగ్స్,గంజాయి మాట అసలు వినపడవద్దని,ఆలా కాకుండ డ్రగ్స్ అమ్మకాలు జరుగుతున్నట్లు తన దృష్టికివస్తే, అందుకు కఠిన చర్యలుమాత్రం తప్పవని ఆయన హెచ్చరించారు.

## కనుల పండువగా శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వీధి పళ్లెం కళ్యాణ మహోత్సవం

### -పరమశివుడి నేత్రం పరమ పవిత్రం -ఆద్యంతం భక్తిశ్రద్ధలతో కొనసాగిన వీరభద్రుని నామస్మరణ -వీర భద్రగణుల అశ్శరభ శ్శరభ ఘోషలతో దద్దరిల్లిన జింఖానా గ్రౌండ్స్



హైదరాబాద్, మేజర్ న్యూస్:ఆ పరమ శివుడి భద్రగణాల్లో ప్రధముడు వీరభద్రుడు తన వీర గణాలతో కలిసి అశ్శరభ శ్శరభ ,అశ్శరభ శ్శరభ ఘోషణలతో మహోత్తరంగా ఉత్సాహ వీరావేశతో భరితంగా దద్దరిల్లిన జింఖానా గ్రౌండ్స్. శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి ఆరాధ్య జన సేవా వాహిని ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జింఖానా గ్రౌండ్స్ జరుగుతున్న శ్రీ వీరభద్ర స్వామి వీధి పళ్ళెం మహోత్సవం చివరి రోజుకు చేరుకుంది. ఈరోజు ఉదయం మహా పూర్ణాహుతి, కలసోధ్వాసన, వేదా శ్రీ, 108 బాల వేద కుమారులచే వేదవాక్కు, వేద స్వస్తి, సహస్ర లింగార్చన చేశారు. సాయంత్రం కురవి దేవస్థానం వారిచే శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీర భద్ర స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా శ్రీ కాశీ నాధుని. మల్లికార్జున శర్మ పర్య వే లో శ్రీమతి అనంత లక్ష్మి, శ్రీ బంగారయ్య శర్మ గార్ల వ్యాఖ్యానం తో విశేషంగా ముగిసింది.. అంతరం ఎన్నడూ కనీ వినని రీతిలో సత్తేన పల్లి కళాకారుల బృందం శివ పార్వతుల, శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీర భద్ర స్వామి గణపతి వేషాల్లో అశ్శరభ శ్శరభ ,అశ్శరభ శ్శరభ ఘోషణలు చేస్తూ తలపై, కనురెప్పలు నూటికి జ్వాలా సూలాలు గుచ్చుకొని చేతిలో కత్తి తో డప్పులు, మంగళ వాయిద్యాలతో వీధి పళ్ళెం ఊరేగింపు నిర్వహించారు. జంటనగరాలనుండి వచ్చిన అనేక మంది భక్తులు జై వీర భద్ర,జై భద్ర కాళీ ఓం నమఃశివాయ అంటూ ఎలుగెత్తి పలికారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తాడికొండ విజయ కుమార్,, ట్రస్టు కార్యదర్శి ఇవటూరీ కైలాష్, శ్రీ సుధాకర్ గుప్తా, శ్రీ తాడికొండ శివ కుమార్, శ్రీ దుర్గాప్రసాద్, ఆకాశ వాణి విశ్రాంత వ్యాఖ్యాత శ్రీ మడిపల్లి దక్షిణా మూర్తి, తదితరులు పాల్గొన్నారు. ఈ యావత్ యజ్ఞ పర్య వేక్షులు శ్రీ కాశీ నాధుని మల్లికార్జున శర్మ తదితరులు పాల్గొన్నారు.



## కళా రంగానికి చేయూతనిస్తూ, సాహితీ, సాంస్కృతిక వికాసానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది

### టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సాంస్కృతిక శాఖా మంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మంత్రిని శాలువాతో సత్కరించి జ్ఞాపికతో పుష్పగుచ్ఛంతో సత్కరించారు. కళా రంగానికి చేయూతనిస్తు సాహితీ సాంస్కృతిక వికాసానికి ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. గత 33 సంవత్సరాలుగా ఆకృతి ఎన్నో విలక్షణ మైన కార్యక్రమాలు నిర్వహించినట్లు మంత్రి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఫిక్కి సిఎండి అచ్యుత జగదీష్ చంద్ర మాట్లాడుతూ కళలకు కాణాచి తెలంగాణ అన్నారు. తెలంగాణ ఆవిర్భావం లోకవులు కళాకారుల పాత్ర మరువలేనిదన్నారు. ఆకృతి అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా ఆకృతి ఎన్నో విలక్షణ మైన కార్యక్రమాలు నిర్వహించినట్లు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో శివరామారావు, భాస్కర్‌రెడ్డితో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మంత్రి అభిమానులు పలువురు పాల్గొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో భవన నిర్మాణం చేపట్టే వారిని డబ్బులు డిమాండ్ చేస్తే నగర పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయండి-సి.కె.మూర్తి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గంలో ఏవరైనా భవన నిర్మాణాన్ని చేపడుతున్న వారిని ప్రజా సేవ ముసుగులో ఉన్న కొందరు ప్రజాప్రతినిధుల అనుచరులు,పార్టీ నేతలు వారిని బెదిరించి,డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వస్తున్నాయని,అలాంటి వారి పేర్లను నగర పోలీస్ కమీషనర్ కార్యాలయానికివెళ్ళి నేరుగా ఫిర్యాదు చేయాలని కాంగ్రెస్ పార్టీ గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకుడు సి.కె.మూర్తి కోరారు. ఆదివారం జాంబాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి.కె.మూర్తి మాట్డాడుతూ బి.ఆర్.ఎస్. ప్రభుత్వ హాయంలో గోషామహల్‌లోని కొందరు బి.ఆర్.ఎస్. నేతలు, ఇతర పార్టీలకు చెందిన నేతలు,ఆర్.టి.ఐ. పేరిట మరికొందరు భవన నిర్మాణదారులను డబ్బులు ఇవ్వకపోతే,వారిని వేధిస్తున్నాట్లు స్థానికంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయని ఆయన చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో అక్రమ వసూళ్ళకు పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు సి.ఎం. రేవంత్‌రెడ్డి నడుంబిగించి, గ్రేటర్ ప్రజలు ఏలాంటి ఇబ్బందులకు గురికాకుండ ఉండేందుకుగాను,పరిపాలన సంస్కరణల్లో ఎంతో మార్పు తీసుకువస్తున్నారని ఆయన చెప్పారు. బి.ఆర్.ఎస్. పాలనలో భారీ ఏత్తున అవినీతి,లంచగొండితనం,స్కామ్‌లు పెద్ద ఏత్తున జరడంవల్లనే,నేడు తెలంగాణ రాష్ట్రాన్ని బి.ఆర్.ఎస్.పార్టీ అప్పులపాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. అప్పుల పాలుఅయిన తెలంగాణ రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ప్రత్యేకంగా ప్రజా ధనాన్ని కొల్లగొట్టినవారిమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,వారివద్దనుంచి ప్రజా ధనాన్ని రికవరిచేసి,ప్రజా సంక్షేమ పథకాలకు కేటాయిస్తారని ఆయన చెప్పారు. తొమ్మిదిన్నర ఏళ్ళ కల్వకుంట కుటుంబ నియంత,అవినీతి,లంచగొండి పాలనకు సి.ఎం. రేవంత్‌రెడ్డి అంతం పలికి,తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి కలిగించారని ఆయన పేర్కొన్నారు.

## మారుతి వ్యాయామశాలకు పరికరాలను అందించిన బీజేపీ నాయకుడు బండ చంద్రారెడ్డి





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ మైలార్ గడ్డలోని పురాతన మారుతి వ్యాయామశాలకు జిమ్ మల్టీస్టేషన్ ఎక్విప్ మెంట్ పరికరాన్ని బీజేపీ సీనియర్ నాయకుడు బండ చంద్రారెడ్డి వితరణగా అందించారు. ఈ మేరకు వ్యాయామశాలలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో మల్టీస్టేషన్ ఎక్విప్‌మెంట్ ను బండ చంద్రారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఎనిమిది దశాబ్దాల క్రితం ఏర్పాటైన మారుతి వ్యాయామశాల జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఎంతోమంది క్రీడాకారులను అందించిందని, వ్యాయామశాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుఉ తనవంతు సాయంగా మల్టీస్టేషన్ ఎక్విప్‌మెంట్ పరికరాన్ని వితరణగా అందించానని అన్నారు. ఈ పరికరం ద్వారా ఒకేమారు తొమ్మిది మంది వ్యాయామం చేసే వెసులుబాటు ఉందన్నారు. మల్టీస్టేషన్ ఎక్విప్‌మెంట్‌ను అందించిన బండ చంద్రారెడ్డిని మారుతి వ్యాయామశాల నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యాయామశాల డెవలప్‌మెంట్‌కమిటీ ప్రతినిధులు నిర్మల్‌కుమార్ గౌడ్, జలంధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, టివి శ్రీను, లంబుకుమార్, జాషు మోజెస్, శంకరరెడ్డి, బ్యాంకు రమేష్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజనోత్సవాలు-2023కు దరఖాస్తులకు ఆహ్వానం-ఎన్.సుధాకర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃయువజన సర్వీసుల శాఖ సంచాలకులు,హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ల ఆదేశాలమేరకు జిల్లా యువజన,క్రీడా కార్యాలయం తరపున జిల్లా యువజనోత్సవాలు -2023,ఈనెల 22వ తేదిన ఉదయం 10.30 గంటలనుంచి సాయంత్రం 5.00 గంటలకు సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లోని జిల్లా క్రీడా కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించబడుతుందని జిల్లా యువజన క్రీడా అధికారి ఎస్,సుధాకర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా యువజనోత్సవాల్లో భాగంగా ఈ కింద్ర తెలిపిన విభాగాల్లో పోటీలను నిర్వహిస్తున్నట్లు,ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 22వ తేదిన ఉదయంనుంచి సాయంత్రంవరకు నిర్వహించే జానపద నృత్యం ( గ్రూప్),జానపద నృత్యం పోటో,జానపద గీతం ( గ్రూప్ ),జానపద గీతం పోలో పోటీలను జింఖానా గ్రౌండ్స్‌లోని జిల్లా యువజన ,ıకీడా కార్యాలయంలో నిర్వహించబడుతుందన్నారు. స్టోరీ రైటింగ్,పోస్టర్ మేకింగ్,ప్రకటన,ఫోటోగ్రాఫిలకు సంబంధించిన లైఫ్ స్కిల్ కంపోనెంట్ పోటీలను జిల్లా కార్యాలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు తప్పని సరిగ్గా 15నుంచి 29సంవత్సరాల వయస్సుగల ఆసక్తిగల అభ్యర్థులు తప్పని సరిగ్గా హైదరాబాద్ జిల్లా నివాసి అయి ఉండాలన్నారు. రెసిడెన్షియల్ రుజువుగా ఆధార్ కార్డు జిరాక్స్‌ను కాపీని,వయస్సు రుజువుకోసం జిహెచ్ఎంసి/ఎం.ఆర్.ఓ.ల నుంచి ఎస్.ఎస్.సి. మెమో అండ్ జనన ధృవీకరణ పత్రాన్ని జతపరుస్తూ,మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో పైన పేర్కొన్న ఈవెంట్‌లలో/విభాగాల్లోపాల్గొనవలసిందిగా జిల్లా యువజన,క్రీడా అధికారి సుధాకర్‌రావు కోరారు. మార్గదర్శకాలు, తమ దరఖాస్తులను ఆఫీస్ ఆఫ్ జిల్లా యువజన క్రీడా కార్యాలయం,స్నేహ సిల్వర్ జూబ్లీ భవన్,3వ అంతస్థు,బి-303,కలెక్టరేట్ కాంప్లెక్స్,లక్డికాపూల్,హైదరాబాద్‌లో పని వేళల్లో దరఖాస్తులను పొందవచ్చునని ఆయన చెప్పారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 20వ తేదిన సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించవచ్చునని,ఏదైనా సమాచారం అవసరమైతే దయచేసి జిల్లా యువజన క్రీడా కార్యాలయం,జిల్లా కలెక్టరేట్ కాంపెక్స్‌ను సంప్రదించాలన్నారు. అభ్యర్థులు పూర్తి చేసిన తమ దరఖాస్తులను ఈనెల 20వ తేది సాయంత్రం 5.00 గంటలలోపు సమర్పించాలని, ఆ తర్వాత వచ్చే దరఖాస్తులను తిరస్కరించబడతాయని ఆయన తెలిపారు.

## ఈనెల 21న రవీంద్రభారతిలో పుట్రేవు రాధాకృష్ణమూర్తి జయంతి కార్యక్రమం

### సత్య హరిశ్చంద్రీయము నాటక ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రముఖ రంగ స్థల నటులు స్వర్గీయ పుట్రేవు రాధాక్రిష్ణమూర్తి 92వ జయంతిని పురస్కరించుకొని పురాకృతి (రంగస్థల వేదిక ) తమ వార్షిక సుమాంజలిగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఈనెల 21వ తేదీ సాయంత్రం 6 గంటలకు పేరెన్నికగన్న నటవర్గంతో సత్యహరిశ్చంద్రీయము నాటకాన్ని సమర్పిస్తున్నదని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తడకమళ్ల రామచందర్‌రావు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వ్యవహరించనున్నారన్నారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత, వరిష్ట కళాకారులను సన్మానించే వారి పరంపరానుసారంగా ఈ సంవత్సరం ప్రముఖ మేకప్ ఆర్టిస్టు పెండాపి గోపిశర్మ, విఖ్యాత నటులు దర్శకులు, ప్రయోక్త రాయపాటి ఆశీర్వాదం లను వారి ప్రతిభా పాటవాలను కళామతల్లికి వారు చేసిన నిస్వార్ధ సేవలను ప్రశంసిస్తు వారిని సత్కరించబోతున్నారని తెలియజేయడానికి సంతోషిస్తున్నట్లు వారు తెలిపారు. వీరి కృషి, సహకారం ఇలాగే కలకాలం కొనసాగాలని పురాకృతి హృదయపూర్వకంగా కోరుకుంటుందన్నారు. నాటకాబిమానులందరు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరవుతారని నిర్వాహకులు ఆకాంక్షించారు.



మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో డ్రైనేజీ, మంచినీటి సరఫరా మరియు ఇతర్రతా సమస్యలపై కాలనీలో కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ అభివృాఎద్ధిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి పైప్ లైన్లు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేసున్నామని అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీకి అవసరమైన అభివృాఎద్ధి పనులు చేస్తున్నామన్నారు. కాలనీవాసులు సమస్యలేమైనా ఉంటే నా దృాఎష్టికి తీసుకువస్తే పరిష్కార దిశగా ముందుకు వెళ్తామని అన్నారు. కాలనీవాసులు సీసీ రోడ్డు కావాలని తన దృాఎష్టికి తీసుకొచ్చారని త్వరలో చర్యలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సెక్రటరీ మధు ముదిరాజ్, కాలనీ అధ్యకులు వాసుచారి, భీష్మచారి, ఎర్ర అంజి, నాగరాజు గౌడ్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**- భవానీమాత ఆలయంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

షాద్‌నగర్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 17) : దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారంత ఫరూక్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో గల భవానీ మాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఃఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్‌గౌడ్, బుడ్డ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT HYDERABAD.**
O.S. NO. 1 of 2022
Between:
S.Anusha ...Plaintiff
A N D
S. Vanaja & others …Defendants
To,
6. P. Venkateswarlu, S/o.Not known to the petitioner,Aged about:Major, Occ: Business,
7. S. Rajamouli, S/o.Not known to the petitioner,Aged about:Major , Occ:Business,
8. P. Satyanarayana,S/o.Not known to the petitioner,Aged about:Major, Occ: Business,
9. T. Prasada Rao, S/o.Not known to the petitioner,Aged about:Major, Occ: Business,
R6 to R9 are Business at Pillar no. 152, Plot no. 249 to 252, Krishna Nagar Main Rd, Attapur, RR. District, Telangana, 500048.
Please take notice that the above named Plaintiff has filed the above Suit for partition and separate possession against S.Vanaja and yourself in respect of suit schedule properties mention there in and in the said suit and all of you are added as defendants no. 6 to 9 and all of you are avoiding to receive summons sent from this court and the above case is posted to 03-01-2024 for your appearance kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader failing which the Hon'ble court will decide the matter on merits.
// BY ORDER OF THE COURT //
M/S. **A.CHANDRA SHEKAR, AJAY PAREKAR, T. Abhishek Singh**
Advocates & Associates
# 14-10-151, Lower Dhoolpet, Hyderabad.
Cell: 939 130 1466, 6303937822
Counsel For Plaintiffs.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తితో.. మనం పోరాడాలి : జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు కుమారస్వామి

## కొండాపూర్ బొటానికల్ గార్డెన్‌లో రాష్ట్రస్థాయి రజక సంఘాల ఆత్మీయ సమ్మేళనం



కొండావూర్,మేజర్ న్యూస్ : రజక సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో జాతీయ బీసీ దళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం బొటానికల్ గార్డెన్ శ్రీరామ్ నగర్ లో శ్రీరామ రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘాల ఆత్మీయ సమ్మేళనం పొనుగోటి సందీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజకులు ఆత్మగౌరవంతో జీవించాలని,మన హక్కులను మనం పోరాడి సాధించుకోవాలి అని అన్నారు. రజకుల అభ్యున్నతి కోసం జాతీయ బీసీ దళ్ ఎప్పటి నుండో కృషి చేస్తోందని అన్నారు దుండ్ర కుమారస్వామి. గ్రామీణ ప్రాంతాల్లో కులవృత్తినే నమ్ముకున్న అనేక రజక కుటుంబాలు తమ రెక్కల కష్టం మీదే జీవనం సాగిస్తున్నాయని రజకులకు ఏ కష్టం వచ్చినా మేము ఉన్నామనే విషయం గుర్తుపెట్టుకోవాలని దుండ్ర కుమారస్వామి భరోసా ఇచ్చారు. రజకులు శ్రమ దోపిడీకి గురై సమాజంలో చిన్నచూపుకు గురవుతూ ఉన్నారు.. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా రజకులు కూడా ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు దుండ్రకుమారస్వామి. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రజకులు ఆత్మగౌరవంతో ముందుకు వెళ్లాలని దుండ్ర కుమారస్వామి సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ రజక సంఘ గౌరవ అధ్యక్షులు రాజు, అధ్యక్షుడు సందీప్ , ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి జానీ కార్యదర్శి వెంకన్న కోశాధికారి ధర్మ,అయ్యప్ప సొసైటీ రజక సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, తెలంగాణ రాష్ట్రం నుంచి పలు రజక సంఘాల నాయకులు, బీసీ దళ్ రంగారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్ సాయి యాదవ్, మేధావులు, న్యాయవాదులు, ఉద్యమ నేతలు, రాష్ట్రస్థాయి నాయకులు, యువజన నాయకులు వినయ్ , కార్యవర్గ సభ్యులు రామకృష్ణ ,శ్రీనివాస్, శ్రీ రామ్ ,ఎల్లయ్య, మల్లేష్ సుబ్రహ్మణ్యం తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# వాక్ విత్ కేఎస్ఆర్ మీట్ విత్ కేఎస్ఆర్ ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి : శ్రీనివాసరెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : వాక్ విత్ కేఎస్ఆర్ మీట్ విత్ కేఎస్ఆర్ ద్వారా స్థానికంగా నెలకొన్న పళ్ళు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోలన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం వాక్ విత్ కేఎస్ఆర్ మీట్ విత్ కేఎస్ఆర్ ప్రోగ్రాంలో బాగంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి కొలన్ తులసీ రెడ్డి కాలనీ వాసులను కలిసారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కొలోన్ శ్రీనివాసరెడ్డిని శాలువాతో సత్కరించారు. తమ కాలనీలోని అధ్వాన్నంగా మారిన రోడ్ల గురించి నూతనంగా నిర్మితమవుతున్న పార్క్ లోని వాకింగ్ ట్రాక్, పెద్దలకు కూర్చోటానికి నీడ కల్పించేలా షెడ్ తదితర సమస్యల గురించి తెలియపరచడం జరిగింది. కొలోన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పార్క్ లో అస్తవ్యస్తంగా ఉన్న వాకింగ్ ట్రాక్ ని కాలనీ రోడ్ల గురించి డిఇ తో మాట్లాడతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏలూరి సత్య నాని, మధుసూదన్ రెడ్డి, చుండూరి అనంతయ్య చౌదరి, చంద్రమౌళి, మరియు కాలనీ ప్రముఖులు ధర్మతేజ, చిరంజీవి, కోడూరి వెంకట్, శుధీర్ వర్మ, చైతన్య, పెండ్యాల శ్రీనివాసరావు, పెద్దలు రామ్మోహనరావు, రంగారావు, శాఖమూరి తదితరులు పాల్గొన్నారు.

## త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీని ఆవిష్కరించిన: అజాక్స్ ఇంజనీరింగ్



హైదరాబాద్,(మేజర్ న్యూస్ ప్రతినిధి) : కాంక్రీట్ పరికరాల తయారీలో భారతదేశపు అగ్రగామి సంస్థ అయిన అజాక్స్ ఇంజినీరింగ్ తన స్వంత త్రీడీకాంక్రీట్ ప్రింటింగ్ మెషీన్ ను ప్రారంభించింది. దీని ద్వారా త్రిడి కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. కంపెనీ 3రోజుల్లో 350 చదరవు మీటర్ల ఇంటిని నిర్మించడం ద్వారా సాంకేతికతను ప్రదర్శించింది. సాంప్రదాయ నిర్మాణ పద్ధతులు ఇంటిని నిర్మించడానికి నెలల తరబడి డిమాండ్ చేస్తున్నప్పుడు,అజాక్స్ త్రీడీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీ వేగవంతమైన, ఖర్చుతో కూడుకున్న, పర్యావరణ పరంగా స్థిరమైన ప్రత్యామ్నాయాలను అందించడం ద్వారా త్వరిత గతిన వేగంతో నిర్మాణాన్ని అందిస్తుంది.ఈ కాంక్రీట్ ప్రింటర్ పెద్ద సంఖ్యలో ఇళ్లతో కూడిన ప్రాజెక్ట్ వంటి భారీ-స్థాయి అప్లికేషన్లలో రాణించగలదు. ఇక్కడ డిఫరెన్సియేటర్ వేగంతో ఉంటుంది.నేడు ఆవిష్కరించబడిన ఇల్లు, ప్రభుత్వం తన సరసమైన గృహ లక్ష్యాలను చేరుకోవడానికి సామూహిక గృహ పరిష్కారాలకు వేదికను నిర్దేశిస్తుంది. అయితే,అజెక్స్ త్రిడి కన్స్ట్రక్షన్ ప్రింటర్ కేవలం గృహాలకే పరిమితం కాలేదు, దాని సామర్థ్యాలు విల్లాలు, పోస్టాఫీసులు, అగ్నిమాపక కేంద్రాలు, విండ్ టర్బైన్ల కోసం స్థావరాలు,శిల్పాలు వంటి విస్తృత శ్రేణి నిర్మాణాలను రూపొందించడానికి విస్తరించాయి. అపరిమిత శ్రేణి అవకాశాలను అందిస్తోంది. ఈ సాంకేతికత ప్రపంచవ్యాప్తంగా అనుకూలమైనది, త్రీడీ నిర్మాణాలు విస్తృతంగా ఉన్న భవిష్య అవకాశాలను చూస్తున్నాం.ఈ సందర్భంగా ఆజెక్స్ ఇంజనీరింగ్ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శుభబ్రత సాహా మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ లో స్వావలంబన, ఆవిష్కరణలు మా వ్యాపారానికి ప్రాథమికమైనవి. అజెక్స్ భారతదేశంలో గత 3 దశాబ్దాలకు పైగా ప్రపంచ స్థాయిని నిర్మిస్తోంది. మా త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీని ప్రారంభించడం భారతదేశంలో ఆవిష్కరణ,స్థిరత్వం, ప్రపంచ స్థాయి సాంకేతికత పరికరాలను రూపొందించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది.నిర్మాణ పరంగా త్రీడీ కాంక్రీట్ ప్రింటర్ అందించే అవకాశాలతో మేము సంతోషిస్తున్నాం. పరివర్తనాత్మక భవిష్యత్తును రూపొందించడం కోసంస్కేల్ ఎట్ స్పీడ్ సాధించే లక్ష్యానికి దిశగా పని చేస్తున్నామన్నారు.

## కాప్రాలో ఘనంగా వైఎస్ షర్మిల జన్మదిన వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైఎస్ షర్మిల పుట్టినరోజు వేడుకలను కాప్రా సర్కిల్ పరిదిలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. కాప్రాలో వైఎస్ఆర్టిపి నాయకులు సర్వేపల్లి రవికుమార్ అధ్వర్యంలో ఆదివారం షర్మిల జన్మదినం సందర్భంగా నాయకులతో కలసి ఆయన కేక్ కట్ చేసి ఘనంగా జరువుకున్నారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజన్న రాజ్యం తీసుకువచ్చేందుకు పార్టీని ఏర్పాటు చేసి ప్రజల పక్షాన పోరాడుతున్న మనత షర్మిలకు దక్కుతుందని అన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకునేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేసిన అనుభవం షర్మిలకు ఉందని అన్నారు. షర్మిల ఇలాంటి వుట్టిన రోజులు మరిన్ని జరువుకోవాలని అశభవాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు అయప్ప, కిష్టమూర్తి, వెంకటేష్, శ్రీకాంక్, ప్రవీన కుమార్, నాగమణి, శేషారత్నం, సిందు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్లోరీ టూ జీసస్ మినిస్ట్రీస్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ :132 జీడిమెట్ల డివిజన్ వివేకానంద నగర్ లో గల గ్లోరీ టు జీసస్ మినిస్ట్రీస్ చర్చిని ఆదివారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద సందర్శించి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు సంపూర్ణంగా మద్దతు తెలుపుతూ నిండు మనసుతో ఆశీర్వదించి బంపర్ మెజారిటీని అందించారన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సహాయ సహకారాలు ఎప్పుడూ ఇలాగే ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్లోరీ టూ జీసస్ మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ పసల ఆంటోనీ, సంఘ పెద్దలు మడువు శ్యాంసుందర్, మడువు ప్రశాంతి, పసల జోసెఫ్, డేవిడ్, యోనా, కుమార్, జోసెఫ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## వినికిడిలోపానికి శాశ్వత పరిష్కారం : డాక్టర్ రావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వినికిడి లోపానికి శాశ్వత పరిష్కారం కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీ పై కేపి హెచ్ బి లో ని డాక్టర్ రావూస్ ఇ ఎన్ టి హాస్పిటల్ లో అవగాహనా సదస్సులోతైన వినికిడి లోపాల్ని రూపుమాపే కాక్లియర్ ఇంప్లాంటేషన్ అనే ఆధునిక శస్త్ర చికిత్స ప్రక్రియ మీద రెండు రోజుల నుంచి జరిగిన అవగాహన సదస్సులో మన దేశ వ్యాప్తంగా ఇ ఎన్ టి వైద్య రంగానికి చెందిన వంద మంది ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రీ ఫౌండ్ హియరింగ్ లాస్ సమస్యతో భాధపడుతున్న కాక్లియర్ ఇంప్లాంటేషన్ అనే సర్జరీ ద్వారా వినికిడిని వునర్ ప్రసాదించవచ్చు అని ఈ సదస్సుకి ప్రాతినిధ్యం వహించిన డాక్టర్ రావూస్ ఇ ఎన్ టి హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీ రావు గారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ రావు మాట్లాడుతూ ప్రతి తల్లి తన పిల్లలు అమ్మ అని పిలిచే మొదటి మాట కోసం ఎదురు చూస్తుంది, ప్రతి తండ్రి తాను చెప్పే మాటలు పిల్లలు వినాలని కోరుకుంటాడు, కానీ దురదృష్టవశాత్తు, కొంత మంది చిన్నారులు వుట్టుకతో వినలేరు, మాట్లాడలేరు, అటువంటి పిల్లలు కలిగిన తల్లిదండుల ఆవేదనను చూసి, మనసు చలించి నా వంతు కృషిగా, అటువంటి వారికీ ఇకపై డాక్టర్ రావూస్ ఇ ఎన్ టి హాస్పిటల్ లో కొన్ని ప్రతేకమైన పథకాల ద్వారా ఉచిత కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీస్ ని చేయనున్నట్లు తెలిపారు.

## జననేతకు అభిమానుల శుభాకాంక్షల వెల్లువ



కాప్రా,మేజర్ న్యూస్ :సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఆదివారం నియోజకవర్గానికి చెందిన పలువురు అధికారులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే నాయకుడికి ప్రజలు ఎప్పుడూ మద్ధతు ఉంటుందని తన విజయంతో మరోమారు నిరూపితమైందన్నారు. మీ ప్రేమ, అభిమానాలు నాపై ఎప్పుడూ ఎలాగే ఉండి నాకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీలం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ (అమాట్)కు విశేష స్పందన..



ఎల్‌బి నగర్, మేజర్ న్యూస్ :భారతదేశ గణిత శాస్త్ర అభివృద్ధికి, గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని కనుగొన్న మహనీయుడుశ్రీనివాస రామానుజన్ అని భారతదేశ గణిత శాస్త్రానికి ఎనలేని కృషి చేశారని , వారిఆలోచన విధానం చాలా స్ఫూర్తిదాయకమైనదని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. ఘటకేసర్, కర్మన్ ఘాట్, నల్లకుంట,గుర్రంగూడ , సుచిత్ర ,అల్వాల్ లో వేడుకగా నిర్వహింపబడిన అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ (అమాట్)నిర్వహణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రాంగణంలో ఏర్పాటుచేసినటువంటి శ్రీ శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నతనంనాటినుండే గణిత శాస్త్రం పట్ల చాలా దృష్టి వహించేవారని అదే ఆసక్తిని క్రమక్రమేన పెంపొందించుకొని పలు శాస్త్రవేత్తలుచేపట్టినటువంటి పరిశోధనలకు ఆకర్షితులై ప్రత్యేకంగా రామానుజన్ గణిత శాస్త్రంలో వివిధ నూతన విషయాలకుభీజం వేశారని చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలోపరీక్షను గంట పాటు నిర్వహించడం జరిగినదని అన్నారు. ప్రతి విద్యార్థి రామానుజన్ ఆశయాలకు అనుగుణంగావారు నిర్దేశించిన మార్గ దర్శకాలను పాటిస్తూ నూతన విషయాలను తెలుసుకోవాలని అన్నారు. అత్యుత్తమప్రదర్శన కనబర్చినటువంటి విద్యార్థులకు ఈ నెల 22వ తేదీన కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అట్టహాసంగానిర్వహింపబడే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో అతిథుల చేతుల మీదుగా బహుమతలును ప్రదానం చేయడంజరుగుతుందని వారు చెప్పారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించినటువంటి ఈ పరీక్షలోసుమారు 12,600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంతటి అపూర్వ స్పందన అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు,ఉపాధ్యాయులకు మరియు పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడానికై విశేష కృషి చేసిన విద్యార్థులకు వారు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, టీచర్స్ , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 23న హైదరాబాద్ జిల్లా స్థాయి కుస్తీ పోటీలు ప్రారంభం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : పహిల్వాన్ సయ్యద్ యూసుఫ్ అలీ స్మారకార్థం కుస్తీ పోటీలను ఈనెల 23, 24 తేదీల్లో మల్లేపల్లిలోని , ఫన్నీ గార్డెన్స్ లో నిర్వహిస్తున్నామని పోటీల నిర్వాహకులు పైల్వాన్ సయ్యద్ అజాన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను సీనియర్ హైదరాబాద్ రెస్లింగ్ అధ్యక్షులు శైలేందర్ సింగ్, ఉపాధ్యక్షులు కిరణ్ యాదవ్ ,ప్రధాన కార్యదర్శి నజర్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అస్సలాం లతో కలిసి ఆవిష్కరించారు .అనంతరం వారు మాట్లాడుతూ.... సయ్యద్ యూసుఫ్ అలీ కుస్తీ పోటీలను తాము రెండోసారి నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఈపోటీలు మూడు విభాగాలలో జరగనున్నాయని తెలిపారు .మొదటి విభాగంలో యూసఫ్ అలీ కేసరి టైటిల్ ను 75 నుంచి 100 కేజీలలో , రెండో విభాగంలో బాల్ జూనియర్ కేసరి టైటిల్ను 55 నుంచి 60 కేజీల లో, మూడవ విభాగ స్థాయిలో నిర్వహిస్తూ గెలుపొందిన వారికి ట్రాక్ సూట్ ,మెడల్, సర్టిఫికెట్, ట్రోఫీ, కిట్ బ్యాగ్, కాస్ట్యూమ్లను అందజేస్తామని అన్నారు. అండర్14 జూనియర్ విభాగంలో సైకిల్ తో పాటు 35 ,38 ,42 ,46 కేజీల వెయిట్ తో పోటీలు నిర్వహించబడును అన్నారు .సీనియర్



వెయిట్ లో 50 ,55 ,60 ,65 ,70, 74 ,86 ,96 కేజీలతో పాటు సూపర్ హెవీ టైటిల్ వెయిట్ ఇవ్వబడును అన్నారు . ప్రైజ్ మనీ పోటీలు జరుగు తేదీన ప్రకటించబడుతుందని పేర్కొన్నారు. కనుక హైదరాబాద్ జిల్లా స్థాయి నుండి కుస్తీ పోటీదారులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు సయ్యద్ అజాన్ వెల్లడించారు.

# అమ్మ చల్లని ఒడిలా చేనేత

**-సత్యసాయి నిగమాగమంలో వీవ్స్ అండ్ క్రాఫ్ట్స్ హ్యాండ్ లూమ్ వస్త్ర ప్రదర్శన ఆరంభం !**



హైదరాబాద్ , మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి నిగమాగమంలో ఏర్పాటైన కృతి వీవ్స్ అండ్ క్రాఫ్ట్స హ్యాండ్ లూమ్ వస్త్ర ప్రదర్శన నగర సోషలైట్ డాక్టర్ గూడపాటి విజయలక్ష్మీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలులో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. భారతీయ సంస్కృతి లో సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని డాక్టర్ గూడపాటి విజయలక్ష్మీ అన్నారు. ఈ ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. చేనేత అమ్మ చల్లని ఒడిలా ఆమె వర్ణించారు. అయితే హ్యాండ్ లుమ్ ఉత్పత్తుల తయారీకి చేనేత కారులు శ్రమ వెల కట్టలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ చేనేత ను ఆదరించాలని, అప్పుడే చేనేత కారుల కష్టానికి తగ్గా ఫలితం పరోక్షంగా ఇవ్వగలమన్నారు. నిర్వాహకులు యలమంచిలి శ్రీలత మాట్లాడుతూ, ఈ నెల 25 వ తేది వరకు కొనసాగుతున్న ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు. ఈ నెల 27వ తేదీ నుండి నిజాంపేటలో కూడా ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# దేవాదాయ శాఖ మంత్రిని సత్కరించిన అర్చక, ఉద్యోగ జేఏసీ నాయకులు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ను అర్చక ఉద్యోగుల సంఘం జే.ఏ.సీ. చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ , అధ్యక్షులు కాండూరి కృష్ణమాచార్యులు,చింతపట్ల బద్రీనాథ్ చార్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువతో సత్కరించి , పూల బొకేలు అందజేసి వేద ఆశీర్వచనములు అందజేశారు. సెక్రటేరియట్లో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .... దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఆలయాలు దేదీప్యమానంగా, నిత్య పూజా కైంకర్యాలతో వెలుగొందాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వంలో మాదిరి అర్చక ఉద్యోగులకు అన్నింటి అండగా నిలిచి వారి కుటుంబాలను సంక్షేమ బాట పట్టించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ రంగాచార్యులు, కన్వీనర్ రవీంద్ర ఆచార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖరశర్మ రత్నాకర్ రావు , గ్రేటర్ అధ్యక్షులు బండారి జగపతి, మహేష్ శర్మ , జి తి శ్రీనివాసచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలి

**బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃకాలనీ సంక్షేమ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చే సే వైద్య శిబిరాలను కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాలను పరిరక్షించుకోవాలని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఫేస్ – 2 సంక్షేమ సంఘం భవనంలో బి.ఎమ్ రెహబిలేషన్ సెంటర్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి కార్పోరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరాలను కాలనీల వాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డా. సుభాష్, డా. హజర్, డా. దివ్య, డా. శుష్మితా, కాలనీ అధ్యక్షులు శుబోద్ శివకుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి, కోశాధికారి దిలీప్‌రెడ్డి, బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెవైయం సెక్రటరీ పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌ను అభినందించిన సత్తూర్ శిరీష



హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ స్పీకర్ గా నియమితులైన గడ్డం ప్రసాద్ రావు ను అభినందించారు. తెలంగాణ రాష్ట్ర మూడవ శాసనసభ సభాపతిగా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్ కుమార్ ను అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, మహిళా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు శిరీష సత్తూర్ పుష్పగుచ్ఛని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఆనందంగా ఉందన్నారు. వివాద రహితుడిగా, మృదు స్వభావిగా ఉన్న గడ్డం ప్రసాదరావు స్పీకర్ గా నియమితులు కావడం అభినందనీయమన్నారు.. ఈ కార్యక్రమంలో అరుణ్, డాక్టర్ వరుణ్, మధు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కొండా సురేఖతో నవీన్ యాదవ్ భేటీ



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; జూబ్లీహిల్స్ కాంగ్రెస్ ఇంచార్జ్ వి.నవీన్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ని ఆమె నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి తనవంతు కృషి చెయ్యాలని నవీన్ యాదవ్ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో చిత్రపురి సొసైటీ ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ యాదవ్(వెంకట్ యాదవ్), గొంటి సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



నెమలీకలు నెమరువేతలు పుస్తక రచయిత జీ.ఉమా మహేశ్వర్ . ఈ పుస్తక పరిచయ సభ రవీంద్ర భారతి లో జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి; సమ్మెట ఉమాదేవి;సుధాకర్ నీల్;కోడూరి విజయకుమార్;గుడిపాటి పాల్గొన్నారు. శ్రీశైలం ప్రాజెక్ట్ హైస్కూల్ కథలివి ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్

సూర్య

సోమవారం
18 డిసెంబర్ 2023

## క్యాన్సర్ హాస్పిటల్‌లో ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్, మాక్స్ ఫౌండేషన్ వారి క్యాన్సర్ సపోర్టు గ్రూపు సమావేశం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్, మాక్స్ ఫౌండేషన్ వారి క్యాన్సర్ సపోర్టు గ్రూవు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ కలసి సి యం ఎల్ అనే ఒకరకమైన బ్లడ్ క్యాన్సర్, గిస్ట్ అని పిలువబడే కడువులోని జీర్ణ వ్యవస్థలో ఏర్పడే క్యాన్సర్ వ్యాధి గ్రస్థులైన వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెండు దశాబ్దాల క్రితం సీఎంఎల్ గిస్ట్ క్యాన్సర్ వచ్చిన వారికి భారత దేశంలో ఎటువంటి చికిత్స లేని పరిస్థితులలో వారికి మనోధైర్యం చెప్పి అవసరమైన మందులతో స్వాంతన చేకూర్చుడానికి ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ సంస్థ ఏర్పడింది. నాటి నుండి నేటి వరకూ సంస్థ ఎందరో రోగులకు స్వాంతన చేకూర్చడమే కాకుండా వారికవసరమైన చికిత్స అందించడంలో ఎంతగానో తోడ్పాటు అందించింది. అటు పిమ్మట ఆధునిక సాంకేతికత ద్వారా అందుబాటులోనికి వచ్చిన ఎక్కువ ధరతో కూడిన మందులను అందించడం కూడా చేస్తోంది. ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ వారు చేస్తున్న ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ కూడా ఒక భాగస్వామిగా వ్యవహరిస్తూ రోగులకు సహాయం అందించడంలో తోడ్పాటు అందిస్తోంది. ఈ సమావేశంలో హాస్పిటల్ మెడికల్ ఆంకాలజీ విభాగవు అధిపతి డా. సెంథిల్ రాజప్ప తో పాటూ వైద్యులు డా. కృాఎష్ణ మోహన్, రోగులు, వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా డా. సెంథిల్ రాజప్ప, మెడికల్ ఆంకాలజీ విభాగవు అధిపతి మాట్లాడుతూ ఒకప్పుడు క్యాన్సర్ వచ్చిందంటే జీవితం ముగిసిందనే భావించే వారమని వైద్యులుగా ఉపసమనం ఎలా కలిగించాలనే ఆలోచనతో చికిత్స అందించే వారమన్నారు. అనంతరం డా. కృాఎష్ణ మోహన్, మెడికల్ ఆంకాలజిస్టు, మాట్లాడుతూ తమను రోగులు ఎన్ని రోజులు బ్రతుకుతామనే ప్రశ్న ఎక్కువగా వేస్తుంటారని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రోగులు, వారి కుటుంభ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు వైద్యులు సమాధానమిచ్చారు. వారికి అవసరమైన వైద్య సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి బీనా నారాయణన్, ప్రోగ్రాం అఫీసర్, ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ ఫౌండేషన్ ప్రమోద్ అగర్వాల్, ట్రస్టీ, ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ ఫౌండేషన్, హైదరాబాదు సుధా సామినేని, ప్రోగ్రాం ఆపీసర్, ప్రెండ్స్ ఆఫ్ మాక్స ఫౌండేషన్ వారు పాల్గొని రోగులకు ఫౌండేషన్ కార్యకలాపాలతో పాటూ రోగులకు సహాయం అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు, అందించాల్సిన సమాచారం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమాలలో ప్రోగ్రాం అఫీసర్, ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ ఫౌండేషన్ బీనా నారాయణన్, ప్రమోద్ అగర్వాల్, సుధా సామినేని, మెడికల్ ఆంకాలజీ విభాగవు అధిపతి డా. సెంథిల్ రాజప్ప తో పాటూ వైద్యులు డా. కృాఎష్ణ మోహన్, మెడికల్ ఆంకాలజిస్టు లతో పాటూ మెడికల్ ఆంకాలజీ విభాగవు వైద్యులు, సిబ్బంది, రోగులు, వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజలో పాల్గొన్న మాజీ ఎంఎల్ఏ విష్ణు వర్ధన్ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; వేంకటగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ కమిటీ, శ్రీ అయ్యప్ప స్వామి వారి ఆరాధన సంఘం ఆద్వర్యం లో శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమం లో జూబ్లీహిల్స్ మాజీ ఎంఎల్ఏ విష్ణు వర్ధన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో యూసుఫ్ గూడా కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏ.సురేంద్ర యాదవ్, ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీశైలం యాదవ్, సుదర్శన్, గాంధీ తద్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 23, 24 తేదీల్లో హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో మ్యాన్‌కైండ్స్ పెట్‌స్టార్ పెట్ కార్నివాల్ : చికోటి ప్రవీణ్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:పెంవుడు జంతువుల ఔత్సాహికులకు , కుటుంబాలకు ఒక మంచి ఈవెంట్ 23 , 24 తేదీల్లో హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని పీవుల్ ప్లాజా లో తెలంగాణ కనైన్ అసోసియేషన్ అధ్వర్యంలో మ్యాన్కైండ్స్ పెట్స్టార్ పెట్ కార్నివాల్ మధ్యాహ్నం 12 నుంచి రాత్ర 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆదివారం బేగంపేట్ లోని ఫంక్షన్ ప్యాలెస్ లో సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు ప్రవీణ్ చికోటి , కార్యదర్శి విశాల్ సుద్దం తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేకతల గురించి విశాల్ సుద్ధం తో కలిసి చికోటీ ప్రవీణ్ మాట్లాడుతూ పెంవుడు జంతువుల కార్నివాల్ వివిధ రకాల కార్యకలాపాలు గేమ్లు ప్రదర్శనలతో పెంవుడు జంతువులు వాటి యజమానులకు ఆహ్లాదకరమైన ఆకర్షణీయమైన అనుభవాన్ని సృాఎష్టించడం లక్ష్యంగా పెట్టుకొని హాజరైన వారు పెంవుడు జంతువులకు అనుకూలమైన పోటీలు చురుకుదనం గల కోర్సులు బాధ్యతయుతమైన పెంవుడు జంతువుల సంరక్షణ పై సమాచార సెషన్ల కోసం ఎదురు చూడవచ్చని తెలిపారు. ఇందులో కుక్క , పిల్లి , పక్షి , చేపలు గుర్రం , ఎద్దు , దున్నపోతులను , ఒంటె డాన్స్ , అన్యదేశ జంతు ప్రదర్శన ఉంటుందన్నారు. ఇంకా జంతువులకు కాస్ట్యూమ్ పోటీకి చురుకుదనం విధేయత ప్రదర్శనలు , పెట్ అడాప్షన్ డ్రైవ్ , పెట్ ఉత్పత్తులు మరియు సేవలతో విక్రేత బూత్లు ,పెంవుడు జంతువుల ఆరోగ్యం , ఆరోగ్యంపై విద్యా సెషన్లు. పెట్ కార్నివాల్ కేవలం వినోదాన్ని మాత్రమే కాకుండా బాధ్యతాయుతమైన పెంవుడు జంతువుల యాజమాన్యం గురించి అవగాహనను పెంపొందిస్తుందని అన్నారు. ఈ ఈవెంట్ యొక్క ఉత్సాహభరితమైన వాతావరణాన్ని , హృాఎదయపూర్వక క్షణాలను సంగ్రహించడంలో మాతో చేరాలని అందరినీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

## బసవతారకం ఇండో అమెరికన క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చి ఇన్సిస్టిట్యూట్‌లో ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్, మాక్స్ ఫౌండేషన్ వారి క్యాన్సర్ సపోర్టు గ్రూపు సమావేశం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్, మాక్స్ ఫౌండేషన్ వారి క్యాన్సర్ సపోర్టు గ్రూవు వారు బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ కలసి సి యం ఎల్ అనే ఒకరకమైన బ్లడ్ క్యాన్సర్ మరియు గిస్ట్ అని పిలువబడే కడువులోని జీర్ణ వ్యవస్థలో ఏర్పడే క్యాన్సర్ వ్యాధి గ్రస్థులైన వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెండు దశాబ్దాల క్రితం మరియు జిస్ట్ క్యాన్సర్ వచ్చిన వారికి భారత దేశంలో ఎటువంటి చికిత్స లేని పరిస్థితులలో వారికి మనోధైర్యం చెప్పి అవసరమైన మందులతో స్వాంతన చేకూర్చుడానికి ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ సంస్థ ఏర్పడింది. నాటి నుండి నేటి వరకూ సంస్థ ఎందరో రోగులకు స్వాంతన చేకూర్చడమే కాకుండా వారికవసరమైన చికిత్స అందించడంలో ఎంతగానో తోడ్పాటు అందించింది. అటు పిమ్మట ఆధునిక సాంకేతికత ద్వారా అందుబాటులోనికి వచ్చిన ఎక్కువ ధరతో కూడిన మందులను అందించడం కూడా చేస్తోంది. ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ వారు చేస్తున్న ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ కూడా ఒక భాగస్వామిగా వ్యవహరిస్తూ రోగులకు సహాయం అందించడంలో తోడ్పాటు అందిస్తోంది. ఇలా ఫెండ్స ఆఫ్ మాక్స్ ఫౌండేషన్ ద్వారా సహాయం పొందిన రోగులతో నేడు ఆవరణలోని ఆడిటోరియంలో మాక్స్ ఫౌండేషన్ సపోర్టు గ్రూవు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆంకాలజీ విభాగవు అధిపతి డా. సెంథిల్ రాజప్ప తో పాటూ వైద్యులు డా. కృాఎష్ణ మోహన్ మరియు రోగులు, వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా డా. సెంథిల్ రాజప్ప, మెడికల్ ఆంకాలజీ విభాగవు అధిపతి, వారు మాట్లాడుతూ ఒకప్పుడు క్యాన్సర్ వచ్చిందంటే జీవితం ముగిసిందనే భావించే వారమని వైద్యులుగా ఉపసమనం ఎలా కలిగించాలనే ఆలోచనతో చికిత్స అందించే వారమన్నారు. అలాంటి పరిస్థితి నుండి నేడు అందుబాటులోనికి వచ్చిన ఆధునిక వైద్య విధానాల కారణంగా పరిస్థితులలో మార్పు వచ్చిందని క్యాన్సర్ వచ్చిందంటే మరణం తధ్యమనే భావనను వదలి పెట్టి తిరిగి సాధారణ జీవనాన్ని సాగించవచ్చనే రీతిలో సాగడం సంతోషకరమైన అంశమని అన్నారు. అయినప్పటికీ చికిత్సను అందరికీ అందుబాటులో తీసుకొని రావడం కొంత కష్టమైనప్పటికీ ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ ఫౌండేషన్ లాంటి సంస్థల కారణంగా కొంత మేర అవసరమైన సహాయం అందుతోందని అభినందించారు. అనంతరం డా. కృాఎష్ణ మోహన్, మెడికల్ ఆంకాలజిస్టు, వారు



మాట్లాడుతూ తమను రోగులు ఎన్ని రోజులు బ్రతుకుతామనే ప్రశ్న ఎక్కువగా వేస్తుంటారని అన్నారు. అయితే ఇది శాస్త్రీయ బద్ధంగా సమాధానం చెప్పలేని అంశమని అయితే పెరుగుతున్న వైద్య విజ్ఞానం లో ఎక్కువ శాతం మంది మరణాల బారిన పడకుండా కాపాడగలుగుతున్నామనే నిజాన్ని అందరూ గుర్తించాలన్నారు. అయితే అది ఖచ్చితమా అంటే అందుకు శాస్త్రీయ బద్ధంగా సమాధానమివ్వలేమని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రోగులు మరియు వారి కుటుంభ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు వైద్యులు సమాధానమిచ్చారు. వారికి అవసరమైన వైద్య సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి బీనా నారాయణన్, ప్రోగ్రాం అఫీసర్, ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ ఫౌండేషన్ ప్రమోద్ అగర్వాల్, ట్రస్టీ, ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ ఫౌండేషన్, హైదరాబాదు సుధా సామినేని, ప్రోగ్రాం ఆపీసర్, ప్రెండ్స్ ఆఫ్ మాక్స ఫౌండేషన్ వారు పాల్గొని రోగులకు ఫౌండేషన్ కార్యకలాపాలతో పాటూ రోగులకు సహాయం అందించడానికి తీసుకోవాల్సిన చర్యలు, అందించాల్సిన సమాచారం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమాలలో శ్రీమతి బీనా నారాయణన్, ప్రోగ్రాం అఫీసర్, ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ ఫౌండేషన్ ప్రమోద్ అగర్వాల్, ట్రస్టీ, ఫ్రెండ్స్ ఆఫ్ మాక్స్ ఫౌండేషన్, హైదరాబాదు సుధా సామినేని, ప్రోగ్రాం ఆపీసర్, ప్రెండ్స్ ఆఫ్ మాక్స ఫౌండేషన్ లతో పాటూ మెడికల్ ఆంకాలజీ విభాగవు అధిపతి డా. సెంథిల్ రాజప్ప తో పాటూ వైద్యులు డా. కృాఎష్ణ మోహన్, మెడికల్ ఆంకాలజిస్టు లతో పాటూ మెడికల్ ఆంకాలజీ విభాగవు వైద్యులు, సిబ్బంది, రోగులు మరియు వారి కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.

## సూర్య డెస్పోర్షియా యానువల్ స్పోర్ట్స్ డే వేడుకలు






నిజాంపేట్ మేజర్ న్యూస్ : సూర్య ది గ్లోబల్ స్కూల్ అమీన్ పూర్ క్యాంపస్ లో సూర్య డెస్పోర్షియా యానువల్ స్పోర్ట్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు వందనంతో అతిథులకు ఆహ్వానం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, విద్యార్థుల పలు ప్రదర్శనలను వీక్షించి, జాతీయ, వారి స్కూల్ జెండాలను ఆవిష్కరించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్ యాజమాన్యం, విద్యార్థులను సంబోధిస్తూ ప్రసంగించడం జరిగింది. అనంతరం స్కూల్ యాజమాన్యం అతిథులను సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల వెంకటేష్, సీనియర్ నాయకులు ఆవుల జగదీష్ యాదవ్, బైండ్ల నగేశ్, బద్రి, సూర్య గ్లోబల్ స్కూల్ ఫౌండర్, చైర్మన్, దామోదర రావు, ప్రిన్సిపల్ లక్ష్మి ధరిత్రి, సిఈఓ రవిందనాథ్, స్కూల్ యాజమాన్య బృాఎందం, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'మల్కాజిగిరి'లో మౌలిక సదుపాయాలు కల్పించండి : కేంద్ర మంత్రులకు విన్నవించిన కరుణా గోపాల్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకురాలు కరుణా గోపాల్ వార్తాకవి న్యూఢిల్లీలో ఇద్దరు క్యాబినెట్ మంత్రులను కలిసి విన్నవించారు. సఫిల్‌గూడ లెవల్ క్రాసింగ్ (ఎల్ సీ 254) మూసివేతతో ప్రజలు ఇబ్బందిపడుతున్న విషయాన్ని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృాఎష్టికి తీసుకువెళ్లారు. ట్రాఫిక్ కదలికలపై దాని ప్రభావాన్ని వివరించారు. సనత్‌నగర్ మీదుగా మౌలా-అలీ, హైటెక్ సిటీల మధ్య ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఎంఎంటీఎస్ ఫేజ్ ప్రాజెక్టును కూడా వేగవంతం చేయాలని మంత్రిని కోరారు. కేంద్ర గృాఎహనిర్మాణ, పట్టణాభివృాఎద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో జరిగిన సమావేశంలో ప్రస్తుత మెట్రో రైలు నెట్‌వర్క్‌ను మల్కాజిగిరి/ఈసీఐఎల్/త్రిముల్గేరి/బోవెన్‌పల్లి/బోలారం తదితర ప్రాంతాలకు విస్తరించాలని అభ్యర్థించారు. దీంతో నగర అభివృాఎద్ధి కూడా సులభతరం అవుతుందన్నారు. ప్రయాణికులకు అవాంతరాలు లేని వేగవంతమైన ప్రయాణం సాధ్యమవుతుందన్నారు. మెట్రో ప్రయాణం నగరంలో కార్బన్ ను తగ్గిస్తుందన్నారు. ప్రధాని మోదీ నెట్ జీరో విజన్‌కు ఇది దోహదం చేస్తుందన్నారు. రామకృాఎష్ణ పురం (ఆర్కే పురం) ఫ్లైఓవర్‌ను 2 నుంచి 4 లైన్లుగా విస్తరించి ట్రాఫిక్‌ను సులభతరం చేయాలన్నారు. మంత్రుల స్పందన..కరుణా గోపాల్ వర్తకవి విజ్ఞప్తులను స్వీకరించిన కేంద్రమంత్రులు ఇద్దరూ వీటిపై చర్యకు హామీ ఇచ్చారు. అశ్విని వైష్ణవ్ ఎల్‌సీ 254 సమస్యను అధ్యయనం చేసి, వీలైనంత త్వరగా పరిష్కరించమని తన కింది అధికారులను ఆదేశించారు. హర్దీప్ సింగ్ పూరి కూడా సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.



మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలని కరుణా గోపాల్ ను వెల్ఫేర్ అసోసియేషన్స్ (ఆర్‌డబ్ల్యుఏ) అధ్యక్షుడు బీటీ శ్రీనివాసన్ కోరారు. సఫిల్‌గూడ లెవల్ క్రాసింగ్ మూసివేత సఫిల్‌గూడ లెవల్ క్రాసింగ్ (ఎల్ సీ నెం 254) మూసివేయడం వల్ల ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలకు అంతులేకుండా ఉంది. గేట్‌కు మరమ్మతుల నిమిత్తం ఎల్ సీ 254 ను 2022. డిసెంబర్ లో మూసివేశారు. మల్కాజిగిరి శివారు నడిబొడ్డు గుండా వెళ్లే ఈ లెవెల్ క్రాసింగ్‌ను సుమారు లక్ష మంది ప్రజలు ఉపయోగిస్తున్నారు. ఈ ఎల్‌సీ వివిధ ప్రాంతాలను కలిపే లింకింగ్ మార్గం కావడంతో దీనిని తరచూ మూసివేయడం వల్ల వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. దశాబ్ద కాలంగా ఈ సమస్య అపరిష్కృాతంగానే ఉంది. గేటు మూసివేయడంతో మొత్తం ట్రాఫిక్ టీ జంక్షన్ మీదుగా వెళుతోంది. ఫలితంగా రద్దీ సమయాల్లో గందరగోళంగా ఉంటుంది. ఈ ఎల్ సీ వద్ద ఏదైనా ప్రత్యామ్నాయ ఆర్ యూ బీ/ ఆర్ వో బీ నిర్మించాల్సి ఉంది. ఎస్ఆర్‌డీపీ ఫేజ్ 4 కింద ఈ సమస్యను పరిష్కరించాలని గతంలో తెలంగాణ ప్రభుత్వానికి అనేక అభ్యర్థనలు వచ్చాయి. కానీ జీహెచ్‌ఎంసీ నుంచి స్పష్టమైన స్పందన లేదు.ఎంఎంటీఎస్ ఫేజ్ ప్రాజెక్టును వేగంగా ట్రాక్ చేయమని అభ్యర్థించారు. మౌలా-అలీ, హైటెక్ సిటీ మధ్య సనత్‌నగర్ మీదుగా ప్రతిపాదిత ప్రాజెక్ట్ అమలు చేయబడితే, ఈ మార్గం ద్వారా కార్యాలయానికి వెళ్లేవారికి, ఇతరులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.

# గాడ్జెట్స్‌తో సృజనాత్మకత లోపిస్తుంది

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు - ఘనంగా రెసోనెన్స్ కళాశాల రెసోఫెస్ట్










హైదరాబాద్, మేజర్‌న్యూస్ః 'గాడ్జెట్స్' అతిగా వాడటం వల్ల సృాఎజనాత్మకత లోపిస్తుందని మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యానాయుడు హెచ్చరించారు. రెసోనెన్స్ కళాశాల హైదరాబాద్ ఆధ్వర్యంలో కళాశాల ఫెస్టివల్ 'రెసోఫెస్ట్' ను ఈరోజు గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవసరమైనంత వరకు ఉపయోగించాలన్నారు. అధికంగా ఉపయోగిస్తే వ్యక్తిత్వంపై ప్రభావం చూపుతుందన్నారు. ఆలోచించే సామర్థ్యాన్ని కోల్పోతామని తెలిపారు. ప్రతిదానికి గూగుల్ పై ఆధారపడతున్నారన్నారు. పిల్లలు క్రమశిక్షణ, సమయస్ఫూర్తి, మాతృాఎభాషలో అనర్గళంగా మాట్లాడటం వంటి లక్షణాలను అలవర్చుకోవాలని కోరారు. తరువాత ఇతర భాషలు నేర్చుకోవాలన్నారు. విద్య డిగ్రీ కోసం కాదన్నారు. ప్రాపంచిక జ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసమన్నారు. మీరు పొందిన జ్ఞానం, మీ విధిని ప్రకాశవంతం చేస్తుందన్నారు. 'నేర్చుకోండి, సంపాదించండి, మీ మాతృాఎభూమికి తిరిగి వెళ్లండి, మీ పొరుగువారికి సహాయం చేయండి' అని అన్నారు. కేర్ అండ్ షేర్ అనేది వసుదైక కుటుంబంపై నమ్మకం ఉన్న ప్రధాన భారతీయ తత్వశాస్త్రంలో భాగమన్నారు. ఆరోగ్యకరమైన వ్యాయామ నియమావళిని కలిగి ఉండాలన్నారు. రోజూ యోగా చేయాలన్నారు. పోషక విలువులు గల భారతీయ ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఫాస్ట్ ఫుడ్స్ తింటే వ్యాధులకు ఆహ్వానం పలికినట్టేనన్నారు. మీరందరూ దేశం ముందుకు సాగే ఉద్యమంలో చేరాలన్నారు. దేశం మొదట, నేనే చివర అనే ధ్యాసతో ఉండాలన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృాఎభూమికి కృాఎతజ్ఞతతో ఉండాలని కోరారు. రెసోనెన్స్ ప్రారంభం నుంచి పది లక్షల మంది విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం శిక్షణ ఇవ్వడం సంతోషకరమైన విషయమన్నారు. గత ఐదేళ్లలో రెసోనెన్స్ ఎడ్యువెంచర్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ కే వర్మ, హైదరాబాద్ రెసోనెన్స్ డైరెక్టర్ పూర్ణచంద్రరావు నర్రా ప్లస్ టూ ఎడ్యుకేషన్ కోచింగ్‌లో కొత్త శిఖరాలకు తీసుకెళ్లారని అభినందించారు. ఈ సందర్భంగా హాస్య నటుడు కన్నెగంటి బ్రహ్మానందం మాట్లాడుతూ వివేకాన్ని పెంపొందించుకోవడానికి, ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి విద్య చాలా అవసరమన్నారు. దేవుడు అవకాశం ఇస్తాడని, ఎంపిక కాదని తెలిపారు. మనం ఆ అవకాశాన్ని చేజిక్కించుకోవాల్నారు. అప్పుడే మనం ఆశించే ఎత్తులను చేరుకోగలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెసోనెన్స్ డైరెక్టర్ ఎన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఈ రెసోఫెస్ట్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఒక్ అవకాశమన్నారు. రోజువారీ చదువుల నుంచి అవసరమైన విశ్రాంతిని అందిస్తుందన్నారు. విద్యార్థులు అత్యంత కీలకమైన పరీక్షకు సిద్ధమవుతున్నప్పుడు మరింత ఉత్సాహంతో ముందడుగు వేసేందుకు ఒక అవకాశమని తెలిపారు. అత్యుత్తమ అకడమిక్ పని తీరును కనబరిచిన విద్యార్థులను సత్కరించేందుకు కూడా ఇదొక అవకాశమని పేర్కొన్నారు. అన్ని బ్రాంచ్‌లలో పోటీలు నిర్వహించామన్నారు. విజేతలందరితో గ్రాండ్ ఫినాలేను ఇక్కడ నిర్వహిస్తున్నామని తెలిపారు. విజేతలకు అవార్డులు అందజేస్తున్నామని తెలిపారు. ఇది మూడవ ఎడిషన్ అన్నారు. రెసోనెన్స్ హైదరాబాద్ కేంద్రం జేఈఈ, మెయిన్స్, అడ్వాన్స్‌డ్, ఇతర ఇంజినీరింగ్, మెడికల్, కామర్స్, లా ప్రవేశ పరీక్షలలో ప్రథమ స్థానంలో ఉంది. వివిధ క్యాంపస్‌ల నుంచి రెసోనెన్స్ విద్యార్థులు ఐదు వేల మంది హాజరయ్యారు. సినీ నటి కాజల్ అగర్వాల్, గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా దేవి చిగురుపాటి, టీ హబ్ సీఈవో శ్రీనివాసరావు మహంకాళి, కామినేని హాస్పిటల్స్ సీవోవో గాయత్రీ దేవి కామినేని పాల్గొన్నారు. విద్యార్థులు పరీక్షలకు ముందు అకడమిక్ షెడ్యూల్ నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ఈ రంగుల సాంస్కృాఎతిక మహోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఆట పాటలతో ప్రేక్షకులను ఉర్రుతలూగించారు.

## వృద్ధాప్యం ఒక వరం - ఒక అదృష్టం

**-కోరికలను నియంత్రించుకోవాలి - ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి**

**-ఆప్యాయతలు కలిగి ఉండాలి - అవకాశం ఉన్న మేర సహాయ సహకారాలు అందించాలి -కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, విశ్రాంత ఉన్నతాదికారి కృష్ణాదిశేషు పెంటపాటి**



వనస్థలిపురం, మేజర్‌న్యూస్ః వృధ్యాప్యం అనేది ఒక వరం, ఒక అదృష్టం జీవితంలో చివరి మజిలీ అని ఈ వయస్సులో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కొరికలు నియంత్రిం చుకో వాలని, క్షమాగుణం అలవ ర్చుకొని కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో ప్రేమ ఆప్యాయ తలతో కలిగి ఉండాలని, అవకాశం ఉన్న మేర సహాయ సహకారాలు అందించాల్సిన సమయమని కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు, ఎఫ్.సి.ఐ విశ్రాంత ఉన్నతాధికారి కృష్ణాదిశేషు పెంటపాటి తెలిపారు. చివరి మజిలీ ఎవరికి భారం కాకుండా చూసుకోగలిగితే మాత్రం నిజంగా వృధ్యాప్యం ఒక వరమేనని ఆయన పేర్కొన్నారు. ఆదివారం ఆయన సూర్యతో మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నూరేండ్ల జీవితం క్లుప్తంగా చెప్పుకుంటే బాల్యం నుంచి మొదలవుతుందని బాల్యంలో తల్లిదండ్రుల చాటున బాధ్యతలంటే ఏమాత్రం తెలియజని వయస్సులో తప్పటడులతో పెరిగితే ఆ తర్వాత ఓమారందశలో తెలిసీ తెలియని వయస్సు తప్పుడు నిర్ణయాలు అధఃపాతాలానికి నెట్లేస్తే మంచి ఆలోచనలు నిర్ణయాలు ఉన్నతంగా జీవించడానికి దోహదపడతాయన్నారు. సరైన అవగాహనతో కుదురుకోవడానికి ప్రయత్నం చేసే వయస్సు, జీవితానికి పునాది లాంటిదని తెలిపారు. తర్వాత దశ యౌవ్వనం బాధ్యతలు, త్యాగాలతో పాటు కష్ట సుఖాలతో ఉగాది పచ్చడి లాంటిదని వివరించారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు గౌరవం మర్యాదలతో కూడుకుంటుందన్నారు. కుటుంబ బాద్యతలు సక్రమంగా నెరవేర్చాల్సిన వయస్సు జీవితం చివరి దశలో తనకు తన జీవిత భాగస్వామికి ఏ మాత్రం వడిదుడుకులు లేని ప్రణాళిక వేసుకునే వయస్సు. తరువాత దశ వృద్దాప్యం, మనిషి జీవితంలో చివరి మజిలీ అని రాను రాను తన పనులు తాను చేసుకోలేని స్థితి తనకంటూ తన వారు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు అపారమైన ఆలోచనలు, అనుభవాలతో తియ్యటి జ్ఞాపకాలు కలిగి ఉంటుందని తెలిపారు. సమాజం పట్ల చక్కటి అవగాహన కలిగి ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చేతనైనంతలో సహాయ సహకారాలు అందిస్తు, సానుకూల దృక్పథం ఆలోచనలతో ఉన్నట్లయితే జీవితం ప్రశాంతంగా ఉంటుందని, చివరి మజిలీ ఎవరికి భారం కాకుండా చూసుకోగలిగితే వృధ్యాప్యం నిజంగా ఒక వరం, అదృష్టంగా భావించాలని ఆ దిశగాప్రతి ఒక్కరు సాధ్యమైనంత వరకు పయనించాలని సామాజిక వేత్త, విశ్రాంత ఉన్నతాధికారి కృష్ణాదిశేషు ఆకాంక్షించారు.



తెలుగులో రంగస్థలం 200ఏళ్ల వెనుక వుందని ఆధునిక తెలుగు నాటక సారథి దెంచ నాల శ్రీనివాస్ పేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా దేశ వ్యాప్తంగా వస్తున్న రంగస్థల పరిణామాలను గమనించక పోవడమే కారణమని అన్నారు.నిఘంటువులు తెలుగులో మరిన్నిరావాల్సిన అవసరం వుందని మధు జ్యోతి పేర్కొన్నారు.కుల మాండలికాలు జనం లో ఉన్న ఎన్నో పదాలు నిఘంటువుల్లో రావాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు.అనువాదాలు దేశాల మధ్య దౌత్య స.బంధాలను సైతం పెంచుతాయని వక్తలు పేర్కొన్నారు.మధ్య తరగతి కుటుంబాలు బ్రాహ్మణ భావజాలం సందేశాలు ..ఇదే మూసలో నాటకాలు సాగుతున్నాయని దెంచనా ల అన్నారు.సందేశం అంతర్లీనంగా వుండాలని మన ప్రాచీన సంస్కృాఎత నాటకాలు ఉదాహరణగా చెప్ప వచ్చునని అన్నారు.అంతరంగ ప్రపంచం లో మార్పును తీ సుకురాని నాటకాలు వ్యర్థమని శ్రీనివాస్ అన్నారు.1996లో తాను దేశమంతా తిరిగి దేశ ఆధునిక నాటక రథ సారదుల వద్ద 6యేళ్లు నాటక పాఠాలు నేర్చుకున్నట్లు తెలిపారుహిందీ లోకి అనువాదం అయ్యాకే ఇతర దేశ భాషల్లోకి అనువాదాలు జరుగుతున్నాయని జే ఎల్ రెడ్డి అన్నారు.రచన గొప్పగా ఉంటేనే అనువాదాలు నిలుస్తాయని అన్నారు. ఆటా/ఆధ్వర్యంలో తెలుగు విశ్వ విద్యాలయం లో ఈ సాహితీ సదస్సు జరిగింది.ముషీరాబాద్/రవీంద్రభారతి

## ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం :ఎమ్మెల్యే కేపీ వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. ఆదివారం రాజీవ్ గాంధీ నగర్ రోడ్ నెంబర్ 4 లో వాసవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, రేహబిలేషన్ సెంటర్ వారి ఫ్రీ మెడికల్ క్యాంప్ ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా విచ్చేసి ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన వాసవి హాస్పిటల్ వారి వైద్య బృఎందానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతి సతీష్, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్, 16వ డివిజన్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ ఖాదరయ్య, మహిళా ప్రెసిడెంట్ రజిత రెడ్డి, ఎన్ఎంసి





యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్, డాక్టర్లు స్మృ,దివ్య, జెనరల్ మేనేజర్ మల్లీశ్వరి, డా.పవన్, వారి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాంధీకి అభినందన సభ

### గాంధీని ఘనంగా సత్కరించిన బీఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులు,అభిమానులు







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ని స్థానిక కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు.ఆదివారం చందానగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ అభినందన సభలో ఎమ్మెల్యే గాంధీని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు అభిమానులు శాలవలతో సత్కరించి,వుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ చందానగర్ డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా ఋణపడి ఉంటానని, నా పై చూపిన ఆధారభిమానంలకు ధన్యుడినని, అన్ని కాలనీలను సమగ్ర అభివృఎద్ధి కి కృఎషి చేస్తానని, నా మీద విశ్వాసం ఉంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ నా హృఎదయపూర్వక ధన్యవాదాలు.శేరిలింగంపల్లి ప్రజానీకానికి ఎల్లవేళల ఋణపడి ఉంటనాని , నన్ను వెన్నంటి నడిపించిన కేసీఆర్ కి , కేటీఆర్ కి, మన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు,నాయకులకు, ఉద్యమకారులకు, కార్యకర్తలకు అభిమానులకు,కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరికీ నా పేరు పేరునా ప్రత్యేక కృఎతజ్ఞతలు తెలియచేస్తున్నాను గాంధీ గారు తెలియచేసారు.మరింత భాద్యతగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృఎద్ధికి కృఎషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.

## బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ ఈస్ట్ కాలనీలలో పర్యటించిన మధు యాష్కి గౌడ్

### సమస్యలు వివరించిన కాలనీల వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః

ఎల్బీనగర్ నియోజకవర్గం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ కాలనీలలో టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలలోనెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శివారు కాలనీలలో ఎలక్ట్రిసిటి, ట్రంక్ లైన్ డ్రైనేజీ, ఆర్టీసి బస్‌ల సమస్యలపై సంబందిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మదు యాష్కి గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జక్కిడి సంజీవరెడ్డి, నందకిషోర్, సరస్వతి, శశి, పండు, రంగారెడ్డి, రాంబాబు, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట డివిజన్ పరిధిలోని మెగా ఫంక్షన్ హాల్ ప్రక్కన జరుగుతున్న బాక్స్ డ్రైన్స్ పనులను ఆదివారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న మొన్న జరిగిన ఎన్నికల నేపథ్యంలో అధికారులు ఎన్నికల విధుల్లో ఉండడంతో పనులు కొంతమేర నెమ్మదిగా సాగడం జరిగింది అని తెలిపారు.చీఫ్ ఇంజనీర్ గారితో మాట్లాడి పనుల్లో వేగం పెంచి వెంటనే పూర్తి చేయాలని కోరారు.అలాగే బాక్స్ డ్రైన్స్ నిర్మాణం కోసం ఎక్కడెక్కడ తవ్వరో అక్కడ పూడ్చాలని తెలిపారు.ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న ప్రదేశం నందు స్లాబ్ వేసి అట్టి కాలనీవాసులకు ఉపశమనం కల్పించాలని సూచించారు.దానికి వారు అధికారులకు తగు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.నియోజకవర్గ అభివృఎద్ధి తన లక్ష్యం అని తెలిపారు.రాబోయే రోజుల్లో ఇట్టి నియోజకవర్గన్నీ అభివృఎద్ధి విషయంలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు.ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా ప్రణాళికబద్ధంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమా రెడ్డి,సుంకోజు కృఎష్ణమాచారి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యువజన అధ్యక్షులు రవిముదిరాజ్,ధర్మకర్త చీర తిరుమల్,యాదిరెడ్డి,నిష్కాంత్ రెడ్డి,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను సత్కరించిన బస్తీవాసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ఏమ్మెల్యేగా మూడోసారి ఘన విజయం సాధించిన ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌ను కార్వాన్‌కు చెందిన పలువురు బస్తీవాసులు ఆయననుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు జన్మదిన వేడుకలు



దుండిగల్ మేజర్ న్యూస్ : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు జన్మదిన వేడుకలకు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావుకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ సౌమ్యశీలి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వర్ రావు ఆయురారోగ్యాలులతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.